రైతులను ఆదుకుంటాం

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 19 : ఆకాల వర్షాలు, వడగండ్లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం నిజాంపేట మండలకేంద్రంతోపాటు మండలంలోని బచ్చురాజ్‌పల్లి, జడ్చర్ల తండాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతులను పరామర్శించనున్నట్లు తెలిపారు.

కూరగాయలు పండించాలి

రామాయంపేట, మార్చి 19 : హైదరాబాద్‌లోని వ్యవసాయశాఖ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పంటల సాగుపై అవగాహన కల్పించారు. మంగళవారం రామాయంపేట రైతువేదికలో రైతులతో వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీనివాస్, కవిత మాట్లాడారు. వేసవిలో కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులకు పంటలపై సందేహాలు ఉంటే వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఏవో రాజ్‌నారాయణ, ఏఈవోలు సాయికృష్ణ, రాజు నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథ ఆలయ పూజారి మృతి

రఘుపంతులు(ఫైల్)

రామాయంపేట, మార్చి 19 : మండలంలోని చల్మెడ తిరుమలనాథ ఆలయ పూజారి రాఘవయ్య పంతులు సోమవారం రాత్రి మృతి చెందాడు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరాడు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి4ఇ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య నందిని, తల్లి సునందమ్మ, తండ్రి పురుషోత్తం ఉన్నారు. పూజారి మృతి పట్ల తిరుమలనాథ ట్రస్టుబోర్డు ఇన్‌చార్జి చైర్మన్ రాంరెడ్డి, మాజీ చైర్మన్ ఆకుల మహేశ్, ఎంపీటీసీ నంద్యాల బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, చప్పెట ముత్యంరెడ్డి, పూజారి వెంకటరామ్మోహన శర్మ, ఆలయ ఉద్యోగి మాసుల శ్యాం రాజు సంతాపం తెలిపారు. పూజారి అంత్యక్రియలకు ట్రస్టు ఇన్‌చార్జి చైర్మన్ రాంరెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఫార్మాలో అపార అవకాశాలు

నర్సాపూర్, మార్చి 19: బయోలాజికల్ సైన్స్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, రాబోయే 20 ఏండ్లలో ఔషధ రంగంలో బయోలాజికల్ డోసేజ్ ఫామ్స్‌కు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుంటుందని డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డీస్ లాబరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డా.రాజశేఖర్, జేఎన్జీయూకే హెచ్‌వోడీ డాక్టర్ బి.భవానీ హాజరయ్యారు. ఫార్మా రంగంలో మహిళలకు అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్, హెచ్‌వోడీలు రాజేంద్రప్రసాద్, వనీత, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు ఫహీం, చందన, సూర్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో 100కు సమాచారం ఇవ్వాలి

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, మార్చి 19 : ఆపద సమయంలో ఎవరైనా 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అదనపు ఎస్పీ (అడ్మిన్) మహేందర్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో షీ టీమ్స్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈవ్‌టీజింగ్, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళల రక్షణ, ఇతర ప్రమాదాలను వివరిస్తూ.. ప్రమాద సమయాల్లో బాధితులను రక్షించే పద్ధతులు, అనుసరించాల్సిన విషయాలను వివరించారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పోలీసులు, షీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

రేగోడ్, మార్చి 19 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీతారావమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ సరోజనాసాయిలు అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

మధ్యాహ్నం వరకే 'అంగన్‌వాడీలు'

- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విధులు
- మే 31 వరకు కొనసాగింపు
- మెదక్ జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు, 1076 అంగన్‌వాడీ కేంద్రాలు

మెదక్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నం వరకే తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వేసవి కాలం దృష్ట్యా రెండు నెలల పాటు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించాలని ఐసీడీఎస్ అధికారులకు ఆదేశాలు అందాయి.

మెదక్ జిల్లాలో 1076 కేంద్రాలు

జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి. అవి మెదక్, రామాయంపేట, నర్సాపూర్, అల్లాదుర్గం. నాలుగు సెక్టార్ల పరిధిలో 1076 అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిలో గర్భిణులు 5481 మంది, బాలింతలు 5179 మంది, కిశోర బాలికలు 16,910 మంది ఉన్నారు. వీరితోపాటు ఏడు నెలల నుంచి సంవత్సరం వయస్సున్న చిన్నారులు 5867 మంది, ఏడాది నుంచి మూడేండ్ల వయస్సున్న చిన్నారులు 21,942 మంది. మూడేండ్ల నుంచి ఆరేండ్ల వయస్సున్నవారు 18,803 మంది ఉన్నారు. సాధారణంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారు. వేసవి ప్రారంభం కావడంతో మే 31వ తేదీ వరకు ఒక్క పూట తరగతులు నిర్వహించనున్నారు. నేటినుంచి అంగన్‌వాడీ కేంద్రాలు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తెరుచుకోనున్నాయి. ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తారు. 12.30 గంటల తర్వాత చిన్నారులను ఇంటికి పంపిస్తారు.

అద్దె భవనాలతో ఇబ్బందులు

మెదక్ జిల్లాలోని నాలుగు సెక్టార్ల పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనంలోనే కొనసాగుతున్నాయి. ఇరుకు గదుల్లో విద్యుత్, తాగునీటి సౌకర్యాలు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అద్దె భవనాల్లో సెంటర్లు నడుస్తున్నా, తాగునీటి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒంటిపూట బడులు నిర్వహించడం చిన్నారులు ఉపశమనంగా మారింది. అంతే కాకుండా మే నెలలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు 15 రోజుల చొప్పున సెలవులు ప్రకటించనున్నారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 19: జిల్లాలో పదో తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం హిందీ పరీక్ష జరిగింది. జిల్లావ్యాప్తంగా 68 పరీక్ష కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 10,298 మంది విద్యార్థులకు 10,275 మంది హాజరు కాగా, 23 మంది గైర్హాజరయ్యారని, 99.78 శాతం హాజరైనట్లు డీఈవో రాధాకిషన్ తెలిపారు. పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, వసతులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రశ్నా పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. నర్సాపూర్‌లోని పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రమేశ్ సందర్శించారు. కొల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, మెదక్, హవేళీఘనపూర్, వెల్దుర్తి, శివ్వంపేట మండల కేంద్రాల్లోని 19 పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్లు తనిఖీ చేశారు.

మహిళా కళాశాలను సందర్శించిన కలెక్టర్

జిల్లా కేంద్రంలోని పిల్లికోటాల్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను మంగళవారం కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. కళాశాల నిర్వాహణ, అధ్యాపకుల పనితీరు, కోర్సుల వివరాలు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని వైస్ ప్రిన్సిపాల్ సబిత వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో 665 మంది విద్యార్థినులు చదువుతున్నారని, అధ్యాపకులు వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ లక్ష్మణ్ ఉన్నారు.

పనులు పూర్తి కాకుండానే నివేదికలా?

మాట్లాడుతున్న ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి

అల్లాదుర్గం, మార్చి 19 : మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్‌శాఖకు సంబంధించిన పనులు పూర్తి చేయకుండానే.. పూర్తి చేసినట్లు నివేదికలు ఎలా ఇస్తారని? ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అల్లాదుర్గం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పల్లెప్రగతి ద్వారా నిధులు మంజూరు చేసిందని, అప్పుడు చేపట్టిన పనులను పూర్తి చేయకుండానే.. పనులు పూర్తి చేసినట్లు నివేదికలు ఎలా ఇస్తారని? దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్ ప్రశ్నించారు. సమావేశానికి పశు వైద్యశాల అధికారులు హాజరు కావడం లేద అసహనం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో ఇనుప స్తంభాలను తొలిగించి, వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను వేయాలని ఆదేశించినా.. పనులు పూర్తి చేయలేదని విద్యుత్‌శాఖ అధికారులపై తహసీల్దార్ సతీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పొటోకాల్ పాటించడం లేదన అల్లాదుర్గం ఎంపీటీసీ దశరథ్ అన్నారు. ఉపాధి నిధులతో చేపడుతున్న పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీడీవో శంకర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రంలోకి ఫోన్లు అనుమతించొద్దు

నర్సాపూర్‌లో పరీక్ష సరళిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రమేశ్

నర్సాపూర్, మార్చి 19 : పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతించొద్దని, డీఈవో, చీఫ్ సూపరింటెండెంట్‌తోపాటు విధులు నిర్వహిస్తున్నవారని తనిఖీ చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ రమేశ్ ఆదేశించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రమేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.

పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి

రామాయంపేట, మార్చి 19 : పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేటపట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో మాట్లాడారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కచ్చితంగా ఫస్ట్ ఎయిడ్ బాక్సుతో పాటు ఏఎన్ఎంతోపాటు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండాలన్నారు. తల్లిదండ్రులు పరీక్ష పూర్తికాగానే ఇంటికి తీసుకెళ్లాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలెటర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి

తూప్రాన్, మార్చి 19 : తూప్రాన్ మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని వైస్ ఎంపీపీ ఉమ్మన్నగారి శరణ్య అధ్యక్షతన మంగళవారం సాదాసీదాగా కొనసాగింది. ప్రత్యేకాధికారుల పాలన మొదలైన తర్వాత గ్రామాల్లో శానిటేషన్ పనులు సక్రమంగా జరగడం లేదని ఎంపీటీసీలు సమావేశంలో ఫిర్యాదు చేశారు. సమావేశంలో విద్య, వైద్యం, మిషన్ భగీరథ, విద్యుత్, నీటిపారుదల, పశు సంవర్ధకశాఖ, ఉపాధిహామీ, పంచాయతీరాజ్, సమగ్ర శిశు సంక్షేమ, అటవీ శాఖలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీలు సంతోష్‌రెడ్డి, పంజాల వెంకటమ్మ, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామాయంపేట/మెదక్ మున్సిపాలిటీ, మార్చి 19 : ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను రామాయంపేట మండలంలోని గిరిజన నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వంగా కలిసి, సన్మానించారు. చైర్మన్‌ను కలిసినవారిలో గిరిజన నాయకులు బన్సీరాథోడ్, అశోక్‌నాయక్, శ్రీనునాయక్, శివరాథోడ్, రమేశ్‌నాయక్, గోపాల్‌నాయక్ ఉన్నారు.

ఏప్రిల్ 3, 4వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 19: ఏప్రిల్ 3, 4వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా 27వ మహాసభలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మహాసభలకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు సంతోష్, అజయ్, సత్యం పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

రామాయంపేట, మార్చి 19: రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు ఎల్వోసీ మంజూరు చేశారు. రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామానికి చెందిన నక్కని దిలీప్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. దిలీప్ అన్న నాగరాజు ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు వివరించాడు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రూ. 60వేల ఎల్వోసీ పత్రాన్ని మంగళవారం క్యాంపు కార్యాలయంలో బాధితుడి నాయకులు బండారి శ్రీనివాస్‌గౌడ్, పటేరి నాగరాజు, మహేందర్‌గౌడ్, ముస్కుల సుధాకర్‌రెడ్డి, కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

నేటినుంచి ఉత్సవాలు

అల్లాదుర్గం, మార్చి 19 : పాపన్నపేట మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలను ఈ నెల 20 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20న సుప్రభాత సేవ, విశేష అభిషేకం, గణపతి పూజ, 21న స్వామి వారి కల్యాణం, 22న ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వివరించారు.

మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలి

నర్సాపూర్‌లో పదో తరగతి పరీక్ష సరళిని పరిశీలిస్తున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్, మార్చి 19 : నర్సాపూర్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సందర్శించారు. పరీక్ష హాల్‌లో మాస్ కాపింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ కల్యాణం

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌గౌడ్, తదితరులు

చేగుంట, మార్చి 19: చేగుంట మండలం మక్కరాజిపేటలో ఎల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎల్లమ్మ జమదగ్ని కల్యాణోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బాల్‌శెట్టి సుధాకర్‌గౌడ్ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గ్రామానికి చెందిన రాయలపురం అనుసూయ, శ్రీరాములగౌడ్ అన్నదానం నిర్వహించారు. వెస్ట్ జోన్ ఏసీపీ సీఐ మాదాస్ శంకర్‌గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు రామచంద్రంగౌడ్, శంకర్‌గౌడ్, నర్సింహులుగౌడ్, ప్రభాకర్ గౌడ్, నాగరాజుగౌడ్, నరేశ్‌గౌడ్, వెంకటి గౌడ్, కుమార్‌గౌడ్, బుచ్చిరెడ్డితోపాటు భక్తులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

చేగుంట, మార్చి 19 : మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నార్సింగిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. నార్సింగి మండలకేంద్రానికి చెందిన గౌరిగారి శ్రీకాంత్‌రెడ్డి(26)కి అదే గ్రామానికి చెందిన రిక్షితతో నాలుగేండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు. కాగా, శ్రీకాంత్‌రెడ్డి కొంతకాలంగా తాగుడుకు బానిస కావడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. మంగళవారం శ్రీకాంత్‌రెడ్డి ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదుతో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం పట్టివేత

చేగుంట, మార్చి 19: అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఘటన నార్సింగి మండలం భీంరావ్‌పల్లిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు.. బీంరావ్‌పల్లిలో ఓ కిరాణంలో నిల్వ ఉంచిన రూ. 9,818 విలువైన మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచారంతో దాడి చేయగా 47 బీర్లు, 26 విస్కీ బాటిళ్లు లభ్యమైనట్లు చెప్పారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పోలీసుల కవాతు

చేగుంట, మార్చి 19 : నార్సింగి మండలకేంద్రంతోపాటు సంకాపూర్‌లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. ఎస్సీ బాలస్వామి ఆదేశాలతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం కలిగించడానికి కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఓట్లరు ఎన్నికల్లో నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని నార్సింగి ఎస్సై అహ్మద్ మొయినుద్దీన్ సూచించారు.

విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి అధ్యాపకులు కృషి చేయాలి

కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజశేఖర్

ప్రొఫెసర్ రాజశేఖర్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 19 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ నిర్మాణానికి అధ్యాపకులు కృషి చేయాలని కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజశేఖర్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్(ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌ను ప్రిన్సిపాల్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. జాతీయ విద్యా విధానం ప్రకారం విద్యార్థులు అన్ని రంగాలపై అవగాహన ఉండాలన్నారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కావాల్సిన నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయలను కళాశాలలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల నిర్వాహణ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు అవసరమైన మ్యాగజైన్లను సైతం విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. పరిశోధన రంగంపై విద్యార్థులు దృష్టిపెట్టే విధంగా అధ్యాపకులు చొరవ చూపాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని వివరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధానాలను విద్యార్థులకు వివరించారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ సింహారెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త తిరుమల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

చేగుంట, మార్చి 19 : చెరువులో చేపల వేటకు వెళ్లి వలకు చిక్కుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నార్సింగి మండలం సంకాపూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సంకాపూర్ గ్రామానికి చెందిన పర్స బీరయ్య(45)తోపాటు మరో వ్యక్తి మైసమ్మ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు చేపల వలలో చిక్కుకొని బీరయ్య మృతి చెందాడు. మృతుడి భార్య నర్సవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు.

చేగుంట తైబజార్ వేలం వాయిదా

తహసీల్దార్ గియానీస్సాబేగం ఆధ్వర్యంలో వేలంపాట

చేగుంట, మార్చి 19 : చేగుంట తైబజార్ వేలంపాట వాయిదా పడింది. ప్రత్యేకాధికారి తహసీల్దార్ గియానీస్సాబేగం ఆధ్వర్యంలో మంగళవారం ఈవో నాగభూషణం వేలంపాట నిర్వహించారు. తైబజారు వేలం పాట గతేడాది రూ. 17.10లక్షలు పలుకగా, ఈ ఏడాది రూ. 15.80 లక్షల వేలంపాట వచ్చింది. నిబంధనలు ప్రకారం సరైన పాట రాకపోవడంతో అధికారులు తైబజారు వేలం వాయిదా వేశారు. వేలం పాటలో తహసీల్దార్ గియానీస్సా బేగం, ఈవో నాగభూషణం, సిబ్బంది లింగం, శ్రీను, రాములు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

APGVB

హెడ్ ఆఫీస్: వరంగల్ రీజనల్ ఆఫీస్: సిద్దిపేట్

ఇ-వేలం సహిత అమ్మకం ప్రకటన

దిగువ తెలిపిన ప్రకారం సెక్యూర్డ్ రుణం రాబట్టుకొనుట కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నర్సాపూర్ శాఖ, మెదక్ జిల్లా**కు తనఖాపెట్టిన/తాకట్టుపెట్టిన స్థిర/చర ఆస్తుల యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద ఇ-వేలం సహిత అమ్మకం.

APGVB నర్సాపూర్ శాఖ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 (4) క్రింద దిగువ ఆస్తిని 08-07-2011న స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుట కొరకు దిగువ తెలిపిన కేసులో చార్జ్ చేయబడిన ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 క్రింద) ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** నిర్వహించబడుతుందని యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.

రుణగ్రహీతల పేరు: శ్రీమతి షహనాజ్ సుల్తానా, భర్త శ్రీ గౌస్ పాషా & శ్రీ గౌస్ పాషా, తండ్రి శ్రీ అంజాద్ అలీ, ఇరువురి నివాసం: ఇం.నం. 11-63, భాజ వీధి, నర్సాపూర్, మెదక్ (502313).

ఆస్తిని విక్రయించి రాబట్టుకొను బకాయి మొత్తం: 15-03-2024 నాటికి రూ. 23,98,026 (ఇరవై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) (16-03-2024 నుండి వర్తింపుతో తదుపరి వడ్డీ మరియు